తట వాడే మెట్లమీంచి పడ్డాడు.

* * * *

తెల్లవారి పదిగంట లయింది. కమలావతి లెక్చరు క్యాన్సిలైంది. ఆసుపత్రిలో చనిపోయేడు చందర్రావు. డాక్టరు గారిల్లు పోలీసు వాళ్లు ముట్టేసేరు. మర్నాడు సంగతులు పేపర్లలో వేసేరు. డాక్టరు గారి భార్యకు మూడుమాసాలు. రావుకు సంవత్సరం జెయిలు అన్నారు. బోత్రి తెల్సు పక్కక్రింద. దిగంబరత్వం క్రిందాను.

—శ్రీరామా రాయ్‌వర్మ.

---

# "నే నెందుకిక బ్రతకడం"

మోహనం కాలేజీలో యింటరు జూనియరు చదూతున్నాడు. క్లాసులో అల్లరిలోను, చదువులోనూ కూడా ఫస్టే. ముఖ్యంగా యింగ్లీషులోను, లెక్కల్లోను, మేస్టర్లకు పాఠంచెప్పడంఅంటే బెదురుగానే ఉండేది, అతను క్లాసులో కూర్చున్నాడంటే. ఏయుక్వశ్చెన్నా వేసేడంటే లెక్చరరు గిజామని గంట తన్నుకోవలసిందే అతని Question కి ఆనర్సు చెప్పడానికి. ఆవుంగరాల జుట్టు, ఆవిశాలమైన నేత్రాలు, ఆమేలిమి బంగారుఛాయ, ఆతెలివితేటలకి తగ్గ అందంచూసి ఎంతో సంతోషించేవారు చూసేవాళ్ళంతా.

అతని క్లాసుమేటు కమల. యిద్దరూ ఒకటే డివిజను, ఒకటేగ్రూపు (బి. పీ, సీ లెండి) యితనియింట్లోనే ఉంది కాపరం ఆపిల్లతల్లితో. తండ్రి చనిపోవటం చేత తనభర్త చిన్నప్పుడే పోవటం వల్ల చదువే శరణ్యం అని కాలేజీలో జేరింది. స్కూలుఫైనలు ప్యాసయి. అంత తెలివితేటలేకపోయినా మోహనంతో సమానంగా మార్కులు తెచ్చుకుంటూ ఉండేది. మోహనం తెలివిగలవాడే. కాని Lazy fellow. కమల కొంచెం Brains తక్కువైన చెడచదూతుంది. మోహనం, కమల ఇద్దరూ ఒకింట్లోనే కాపురం ఉన్నా అట్టే మాట్లాడుకొనేవారు కారు. మోహనం తండ్రి సబ్ మేజిస్ట్రేటు. అప్పాళ్ళో మంచిపలుకుబడి. మంచి ఛాందసుడు దైవభీతి కలవాడు. మోహనం ఒక్కడే కుమారుడు. పాపం బీదవారవటంచేత ఎక్కడో బీరకాయపీచు సంబంధం కలుపుకొని కమలతల్లి ఈయన్ని ఆశ్రయించింది. కాస్త దయగల స్వభావం కలవాడు కనక,ఓగదీ పంచపాళీ అద్దెలేకుండానే యిచ్చి యింట్లో ఉండమన్నాడు,

...................

క్రిస్టమస్ సెలవు లొచ్చేయి. మోహనం, తండ్రి, తల్లీ Zone టిక్కట్టుకొని Tour బయల్దేరేరు, మోహనాన్ని, బామ్మనియింట్లో వదిలిపెట్టి. రెండురోజుల్లో బ్రహ్మాండమైన తెలుగు టాకీ 'కృష్ణలీలలు' చక్కానచ్చింది. 6-30 ఆటకి వెడదాం అంది బామ్మ. కమలకి కూడా వెళ్ళాలనే ఉంది. ఇదివర కెప్పుడూ మోహనంతో మాట్లాడనేనా లేదు! సాయంత్రం అయింది మోహనం అరుగుమీద కూర్చొని పేపరు గట్టిగా చదూతున్నాడు.

కమల:—ఆ పేప రేమిటండి.

మో:—(ఇదే ఈడువచ్చిన పరాయిపిల్లతో మాట్లాడు కొత్తఅవడంవల్ల మెల్లిగా) కృష్ణలీలలు సినీమా.

కమల:—మీరు వేసుతున్నారా ?

మో:—మా బామ్మ వెళ్ళాలనిచంపుతోంది.

I generally go only to English Talkies I hate Telugu Talkies.

కమల:—నిజమేనండి. అవున్నంత grand గావుండవు. నరేకాని మాఅమ్మకూడా చూడాలని వుంది మరి.........

మో:—నరే రమ్మనండి. మీరు వస్తారా.

కమల—: నేనొక్కత్తి నీయింట్లో వుండగలనా

..........................

బా:—ఒరే, అబ్బాయి నిన్న సినీమాలో ఆకమల పక్కనే కుర్చీలో కూర్చున్నావే నీకు బుద్ధిలేక పోతే దాని సిగ్గెక్కడికి పోయిందిరా. వెధవముండ, వెధవచదువు యి దీని. మీనాన్న రానీ నీసంగతంతా చెప్తా.

మో:—బామ్మా, నేజరిగిందంతా చెప్తా. నమ్ము, నమ్మకపో, ఆపిల్లని నేను బెంచీటిక్కెట్టుకొనుక్కొని మీదగ్గరే కూర్చోమన్నా. తొండి తొక్కిడిగా ఉందని తక్కినవాళ్ళు తన్నుచూసి ఏమైనా అనుకుంటారని కుర్చీటిక్కట్టు కొనుక్కుంది.

బా:—అనుకోవడం ఏమిటి, దానిపిండాకుడు, మొగాడి పక్కన కూర్చుంటే పువ్వులు, పత్రిపెట్టిపూజిస్తారా ఏమిటి. బొత్తిగా స్త్రీత్వంత గలసి పోయింది.

మో:—బామ్మా, నీకింకా వెర్రి ఏమిటి. చదూకుంటూ ఉన్నవాళ్లు, ఈరోజుల్లో మగాళ్ళతో కలిసే కూచుంటున్నారు. మాతో క్లాసులో కూచోటం లేదు, కలిసి.

బా:—యింతకీ చేటుకాలం వచ్చింది. అందుకే చిన్నప్పుడే మొగుడు మొద్దులై పోయేడు. మా తాతగారు నా 60 వ యేట పోయేరు. అది కూర్చుంటేదాని పక్కనే నువ్వెందుకు చచ్చేవు. దూరంగా మరో కుర్చీలో చావకపోయేవు.

మో:—కూర్చుని వ్యాఖ్యానం చేస్తున్నాం బామ్మా, ఫిల్ము లో ఏవయినా తప్పులున్నాయోలేవో అని.

బా:—అయితే నీతోపాటు అదీ సోడా తాగిందీ డబ్బెవరిచ్చారా?

మో:—ఎవరి డబ్బు వాళ్ళదే.

బా:—ఛీ, వెధవకుంకా, అది నాకు డబ్బిచ్చినట్టు కనపడందే.

మో:—పోనీ వాళ్ళు బీదవాళ్ళుకదా, పైగా చుట్టా లంటూంటావు. ఆమాత్రం అర్ధణా ఆపిల్ల తినకూడదు.

బా:—వెధవాయి, యివాళర్ధణా, రేపుఅణా రేడా యిలా పెరిగిపోయి కొంప మునుగుతుంది.

మో:—ఇంకెప్పుడూ యివ్వన్లే.

బా:—అస్తమానం వెధవ గునగుసలే. మద్ది మద్దిసివంగి నీచెవులో ఏదో ఏడ్పిందేవిటి. వెద వ్వేషాలు. ఆడాళ్ళతో తిరగడానికి నీకుసిగ్గు లేదేంరా.

మో:—ఎలావుంది, అని అడుగుతూండే దమ్మా, దానికేం మునిగింది.

బా:—మీనాన్న రానీ, నీపని పట్టిస్తా.

..............................

యాత్రలన్నీ పూర్తిచేసు కొచ్చేరు మోహనం తల్లీ, తండ్రీ. బామ్మ లేనిపోని వన్నీ కల్పించిచెప్పింది. ఆరాత్రి మోహనం తండ్రి పెట్టిన చీవాట్లతో కడుపు నిండిపోయి అన్నం తినకుండా పడుకున్నాడు. ఈ గొడవంతా కమలతల్లి వింది. మేజిస్ట్రేటుగారు ఆవిడికి తమ్ముడరస. ఆయన శాస్త మందలించింది చనువుగా. ఇంత

ట్లో Annual పరీక్ష లొచ్చేయి. కమల మోహనం కలిసి చదువుతున్నారు, కమలతల్లి ఎంతో ప్రాధేయపడి వేలువిడిచిన తమ్ముణ్ణి వాళ్ళ చదువుకి ఒప్పించేక బొమ్మకిమాత్రం అదోలా వుంది. వాళ్ళు పుస్తకా లిచ్చుకునేటప్పుడు చేతులు తగిలించుకోవడం ముద్దిముద్దిన యింగ్లీషులో మాట్లాడుకుంటూ నవ్వుకోడం.

ఆఖరు రోజున Botany Practical పరీక్ష పెట్టేరు. దానికోసం కొంత Nature study కావాలా, Excursion వెళ్ళాలన్నాడు మోహనం కమలతో. తండ్రి ఏతిక్కనున్నాడో కాని సరేనన్నాడు. బొమ్మ అడ్డుతగిలితే 'పోనిస్తూ' వాడిచదువుకి ఏవిధమైన అడ్డూ నేచెప్ప తల్చుకోలేదన్నాడు !

సాయంత్రం అరింటికి మోహనం కమలయింటికొచ్చేరు. తండ్రి రోమాంచితనేత్రుడై ఎదురుచూస్తున్నాడు. బండి దిగ్గానే 'వద లోపలికి' అని గర్జించేడు. తండ్రి చేష్టలన్నీ విపరీతంగా కనిపించేయి మోహనుడికి. కమల కంపిస్తూ వాళ్ళగదిలోకి పోయింది

మో॥త:—ఇదేమిటో చదూ.

మో:— (చదివి) కంపిస్తూ జారవిడుస్తాడు కాగితాన్ని.

మో॥త:—వెధవ Study, యిందుకా నువ్వ మొదలెట్టింది.

మో:—తండ్రీ ఆ వుత్తరం కమల రాసింది. నేను దాన్ని చూడ్డం యిదే మొదటిసారి.

మో॥త— 8 రోజులకిందటి తారీఖు ఉంది దానిమీద. నువ్వుచదివి జవాబుకూడా యిచ్చే వుంటావు.

మో:—నేనావుస్తకం మంగళవారం నాడు కమలకి చదువుకొనుటకై యిచ్చితిని. మరునాడే ఆమెనాకు తిరిగి యిచ్చివేసింది. ఆరోజునుంచి యిప్పటిదాకా దాన్ని నేను తెరువనైనలేదు.

మో॥త:—నీమాటలయందు నాకు నమ్మకంలేదు. సరే కమలనడిగిచూస్తా.

.............. ............

కమల గది వీధిగదిప్రక్కనేవుంది. తానువ్రాసిన ప్రేమలేఖ మోహనుని కంటలేదని, అందుచే అతడు పూరకుండెనని ఆలేఖ దురదృష్టవశాన్ని తండ్రిచేతిలో పడిందని గ్రహించింది. అవమాన జీవితం కడుభారంగా తోచింది. 'మోహనా' నీతండ్రి నన్నుఅడిగిన నేనేమని చెప్పుదానను, నేను రాయలేదని బొంకుదునా ?, సమ్యక్ఛంకమైన నీజీవితము అనుమానాస్పదమగుటకు కారణము నయ్యి నేనిక నీతో నెట్లుమాటాడుదును. నీయందు నాకుండెడి ప్రేమ ముఖాముఖి నేల వెలిబుచ్చనైతిని. అట్టిమొహ నీవు యేమందువో యన్న భయమే నన్నిట్లు వ్రాయ పురికొల్పినది. ఈసంగతి నాతల్లికి తెలిసినా తల్లి యేమనును. ఇరుగు పొరుగువారు యిసీయని నన్ను ఈసడింపరా' యని యేమేమో ఆలోచిస్తోంది. రసాయన శాస్త్రజ్ఞాన మూరకపోవునా. ఇదివరకు తాను తెచ్చిన Potasim cyanide రెండు పలుకులు నోట వైచుకొన్నది. నేనెందుకిక బ్రతకడం' అంటూ.

.........................

తెల్లవారిపోయింది. మేజస్ట్రేటు కమలగది ప్రవేశించేరు. మేజామీద గ్లాసు, దానికింద ఓచిన్న వుత్తరం యిలా.

'మామగారూ' నిష్కళంకుడు, నిర్మలమనస్కుడు అగు మీమోహనం నిర్దోషి. కామాతురనై నేనే ఆయుత్తరము వ్రాసితిని. మోహను డేదియు జవాబైన యివ్వలేదు. నాయుక

విత్రి జీవితము గడుపలేక గ్లానులోని విషము ద్రావి యంతము నొందించుకొంటిని ”.

కమల.

మేజిస్ట్రేటు, ఎన్నెన్నిరో ఖూనీకేసులను విచారించి ఎంతమంది మీదో శిక్షలను ప్రయోగించియుండియు చేతులు వడకుతూ, ఉత్తరం క్రింద పడేసేడు, చెమ్మగిల్లిన నయనాలని రుమాలుతో తుడుచుకుంటూ. — సింహం.

---

## వ్యామోహపగ.

(కేశవరావు పంతులుగారు-నాల్గవ పెండ్లిభార్య హేమలత)

కేశ—ఏమే ఏంచేస్తున్నావు వంటఅయ్యిందా ?

హేమ—ఆ, అయింది తెల్లవారడం తడవు భోజనమూ కావాలి, యింట్లో చాకిరీ చేసుకోవాలో యేమిటో అనే ఆలోచనలేదుకదా.

కేశ—యీవేళ పెందరాళే కోర్టుకు వెళ్ళాలేమరి, త్వరగా వంటచెయ్యి.

హేమ—యిక్కడకు ఆరు సంవత్సరముల నుంచి ప్రతిరోజున్ను కోర్టుకు వెళ్ళవలెనని చెప్పడమేగాని యెప్పుడయినా వెళ్ళడము వుండికనుక నా ? ఆవెధవ నల్లమందు వేసుకొని పెందరాళె భోజనము చేసి కోర్టుకు వెళ్ళవలెనని చెపుతూ మంచంమీద పరుండి సాయంత్రమునకు లేవడమేకాదూ మీవుద్యోగం.

కేశ—(తనలో) నాఅవస్థఅంతా మ ఱిపోయిందికదా. యేచీవాట్లు తింటూనో దీనిచేత మంచిమాటలుచేతి పని చేయించు కోవడము మంచిది. కాదంటెనా యేమిప్రమాదముతటస్థించునో (ప్రకాశముగా) పోనీకొంచము అట్టుకులు బెల్లంఅయినా పెట్టవేమరి, నల్లమందు పట్టించేలంమకు.

యేదో కాస్తభూతి పారేస్తినా ఆనల్లమందు పట్టిచ్చి కొంచెము సేపయినా పరుంటారు అనుకుని కొంచెము అట్కులు బెల్లం పెట్టింది హేమలత. అట్కులు బెల్లం తిని పరున్నారు పంతులుగారు.

యీమధ్య నాల్గయిదు రోజులనుంచి మన వెంకటావుగారు రావడంలేదు కారణం యేమిటో తెలియదు నేను తెమ్మన్న కళావరు రింగు యెక్కడనయ్యినను దొరికినదోలేదో లేక నామీదను యీపంతులుగారికి తెలిసిన వెనుకటి అనుమానమును గురించియో తెలియదు వెంకటావుగారు రావడంలేదు యీపంతులుగారు గుమ్మముదిగడమూలేదు అయినా యీవేళ నామెడమకన్ను అదురుతున్నది యీవేళయ్యినను రావచ్చును, యింటిలో వీధితలుపు తట్టినట్టయ్యింది.

హేమ—ఎవరువారు తలుపు ?

వెంకటావుగారు—నేనండి వెంకటావును (హేమలత తలుపుతీయును)

హేమ—యేమండోయి వెంకటావుగారు యీమధ్యను దర్శనంలేదు మామీద సీతకన్ను వేసినారాయేమిటి ?

వెంకట్రా—దర్శనమునకేమిగాని మనతాతగారు ఏరి.

హేమ—పరున్నారండీ, లోపల

వెంక—వెనుకటి మనగొడ్వ యేమయినా తాతగారికి తెలిసినదాయేమిటి ?